క్లుప్తంగా

అవార్డు గ్రహీతకు సత్కారం



సుబ్రమణ్యంను సత్కరిస్తున్న కళాకారుల సంఘం నేతలు

తిరుపతి కల్చరల్: సంగీత నాటక అకాడమీ అవార్డు అందుకున్న డోలు వాయిద్య కళాకారుడుగా సుబ్రమణ్యంను వాయిద్య కళాకారుల సంక్షేమ సంఘం ఘనంగా సత్కరించి అభినందించింది. ఆదివారం యూత్ హాస్టల్లో ఏర్పాటు సభలో ఆయనను శాలువ, జ్ఞాపిక, గజమాలతో ఘనంగా సత్కరించారు. సంఘం అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ సుబ్రమణ్యం 40 ఏళ్లుగా అనేక కచేరీ ద్వారా అందించిన సేవలను కొనియాడారు. సంఘం ప్రతినిధులు వి.సత్యనారాయణ, పల్లి మునిరత్నం, గోవిందశెట్టి, ఎస్.మునిరత్నం, బాలచందర్, ఆర్.కృష్ణారావు, రావిపాటి సత్యనారాయణ, మునస్వామి, ఎన్.కృష్ణమూర్తి, రామచంద్రయ్య, వాయిద్య కళాకారులు పాల్గొన్నారు.

అన్నదానం



తిరుపతి కల్చరల్: డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ భవన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ నేత నల్లాని శ్రీరాములు 49వ జయంతి సందర్భంగా డీఆర్ మహల్ రోడ్డులోని గాంధీపురం వద్ద ఆదివారం అన్నదానం చేశారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు నల్లానిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్‌కే. బాబు, కార్పొరేటర్ కోటూరు ఆంజనేయులు పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ భవన్ స్థాపనకు నల్లాని శ్రీరాములు చేసిన కృషిని కొనియాడారు.

మినీ లారీ దహనం

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు సమీపం ముళ్లపూడి క్రాస్ ధరణి లేఅవుట్ వద్ద ఆదివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. చంద్ర అనే వ్యక్తి ఇక్కడ కొబ్బరి పీచు పరిశ్రమ ఏర్పాటు చేశాడు. ఆదివారం రాత్రి మినీ లారీలో కొబ్బరి పీచు లోడు చేసుకుని లారీ బయటకు బయల్దేరింది. ఈ సమయంలో విద్యుత్ లైన్‌లు తగిలి అగ్ని ప్రమాదం చోటుకుంది. ఈ ప్రమాదంలో లారీతోపాటు కొబ్బరి పీచు దహనమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ మహోత్సవం



అగ్నిగుండం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి దంపతులు

శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం చేమూరులో శ్రీపాండురంగస్వామి అగ్నిగుండ మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, శ్రీవాణిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అగ్నిగుండానికి ప్రదక్షిణలు చేసి అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు పాండురంగస్వామి సర్వశుభాలు అందించాలని కోరుకున్నట్లు తెలిపారు. పులువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన భరతనాట్య నృత్య ప్రదర్శనలు రంజింపజేశాయి. తిరుపతికి చెందిన పుష్పం డ్యాన్స్ అకాడమీ గురువు పుష్పం ఆధ్వర్యంలో కళాకారులు హావభావాలతో చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నా యి.ఇందులో భాగంగా శ్రీవిజ్ఞానదం, అడికొడడియార్, చంద్రచూడ, రామ రామ, అమ్మ పరమేశ్వరి, దేవదేవం, వచ్చెను అలమేలు, భో శంభో, ఎట్టి ముద్దు లదే, గోవిందా గోవిందా వంటి పాటలకు కళాకారులు తన్మయి, కార్తిక, లోకిత, జశ్వత, ధనుష్య, జాహ్నవి, జానవి, భవిష్య, షర్మిల, సహ స్ర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాటకు తగ్గ అభినయం, హావభావాలతో కళాకారులు చేసిన నృత్యాలకు ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో అభినందనలు తెలిపారు.

దేశం గర్వించేలా తిరుపతి అభివృద్ధి



ఆటోనగర్‌లో ముస్లింల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి



అకార్డ్ స్కూల్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న అభినయ్‌రెడ్డి

- తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి
- భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆత్మీయ సమావేశాల్లో ప్రజల స్పష్టం
- తిరుపతిలో అభినయ్‌కు బ్రహ్మరథం

తిరుపతి మంగళం : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే దేశమే గర్వించేలా అభివృద్ధి చేసి చూపిస్తానని వైఎస్సార్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం తిరుపతి జీవకోన గోవిందనగర్‌లో మహిళలతో, ఆటోనగర్‌లో ముస్లింలతో, అకార్డ్ స్కూల్ ఉపాధ్యాయులతో జరిగిన ఆత్మీయ సమావేశాల్లో అభినయ్‌రెడ్డి పాల్గొన్నారు. తిరుపతిలో అభినయ్‌రెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై నగరంలోని వివిధ కుల సంఘాల నాయకులు, అసోసియేషన్లు, ఐటీ రంగ సంస్థల ఉద్యోగులు, టీటీడీ, ప్రభుత్వ, మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు, కర్షకులతో పాటు మహిళలు సైతం స్వచ్ఛందంగా ఆత్మీయ సమావేశాలను నిర్వహించి తమ అభిమానాన్ని చాటుతూ బ్రహ్మరథం పడుతున్నారు. తిరుపతి అభివృద్ధి నేతగా ఇప్పటికే నగర ప్రజల మనసులో భూమన అభినయ్‌రెడ్డి సుస్థిరస్థానం సంపాదించుకున్నారు. ఆదివారం జరిగిన ఆయా ఆత్మీయ సమావేశాల్లో మీలాంటి ఆలోచనపరుడు, మేధస్సు కలిగిన వ్యక్తి తమకు నాయకుడిగా, ఎమ్మెల్యేగా ఉంటే తిరుపతి అభివృద్ధితో పాటు తమ బతుకులు ఎంతో బాగుంటాయి అభినయ్ అంటూ స్థానిక ప్రజలు ముక్తకంఠంగా చెప్పారు. తక్కువ సమయంలో తిరుపతిని ఇంతలా అభివృద్ధి చేసిన నాయకుడేలేడన్నారు. గతంలో నాయకులు స్వార్థం, లబ్ధి చూసుకున్నారే తప్ప ప్రజాసంక్షేమం కోసం కానీ, తిరుపతి అభివృద్ధి కోసం కానీ ఆలోచించ లేదని స్పష్టం చేశారు. అతిచిన్న వయసులోనే పెద్ద ఆలోచనలతో ఇప్పుడే తిరుపతిని ఇంతగా అభివృద్ధి చేశావంటే, ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తావన్న నమ్మకం మాకుందని, రానున్న ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించుకోవడానికి తామంతా సిద్ధం అని అన్నారు.

అభివృద్ధి చేసాకే ప్రజల్లోకి..

ఆయా సమావేశాల్లో అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలో పుట్టి పెరిగిన బిడ్డగా నగర వాసులకు మంచి చేయాలన్న ఆలోచన, అభివృద్ధి చేయాలన్న తపనతో రాత్రింబవళ్లు శ్రమించినట్లు తెలిపారు. శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులంతా తిరుపతి వైపు చూసేలా సుందరంగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. తిరుపతిని అనేక విధాలుగా అభివృద్ధి చేశాకే ప్రజల్లోకి ధైర్యంగా వచ్చి ఓట్లు అడగగలుగుతున్నానని తెలిపారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, తిరుపతిలో తాను చేసిన అభివృద్ధిని చూసి వైఎస్సార్ సీపీకి ఓట్లు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమా అజయ్‌కుమార్, బోకం అనిల్‌కుమార్, కోటీశ్వరమ్మ, పార్టీ నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం...!

తిరుపతి రూరల్: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం సామాన్యుల పాలిట శాపంగా మారనుందా...! వంగిపోయి ఎప్పుడు పడిపోతుందో అని భయంతో ఆ గ్రామ వాసులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయతీ పరిధిలో తుడా ఆధ్వర్యంలో రాజీవ్‌నగర్ లేఅవుట్ వేశారు. పక్కనే ఉన్న కాలనీకి ఈ లేఅవుట్ నుంచే విద్యుత్ సౌకర్యం కల్పించారు. మల్లంగుంట శ్మశానానికి ఎదురుగా, వేదాంతపురం రాజీవ్‌నగర్ తుడా లేఅవుట్‌లో విద్యుత్ స్తంభం గత పదిరోజులుగా ఒక వైపునకు ఒరిగిపోతోంది. ఇప్పటికే చాలా వరకు వంగిపోయి విద్యుత్ తీగలు సైతం తెగిపోయే స్థితిలో ఉన్నాయి. అవిలాల విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా స్పందించడం లేదని, ఇప్పటికైనా ప్రమాద స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభానికి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



వేదాంతపురం రాజీవ్‌నగర్ తుడా లేఅవుట్‌లో ప్రమాదకర స్థితిలో విద్యుత్ స్తంభం

వృద్ధులకు సేవ చేయడం గొప్ప వరం

తిరుపతి కల్చరల్: వృద్ధులకు, పేదలకు సేవ చేయడం గొప్ప వరమని టీటీడీ విశ్రాంత విద్యాశాఖాధికారి డాక్టర్ నాగరాజు, కస్తూరిబా గాంధీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీసీ రాయులు తెలిపారు. బైరాగిపట్టిడలో నూతనంగా ఏర్పాటు చేసి జాస్మిన్ వద్ధాశ్రమాన్ని ఆదివారం వీరితోపాటు గోవిందరాజ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డివారి ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఎంతో మంది వృద్ధులు నిరాదరణకు గురవుతున్నారని, అలాంటి వారిని గుర్తించి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆర్.సునీల్‌బాబు, షేక్ షాబుద్దీన్ సేవా దృక్పథంతో వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వృద్ధులకు, పేదలకు నిత్యం అన్నదానం చేయాలని సంకల్పించడం సంతోషకరమని తెలిపారు. నిర్వాహకులు సునీల్ బాబు, షేక్ షాబుద్దీన మాట్లాడుతూ ఎంతో గొప్ప ఆశయంతో వృద్ధాశ్రమాన్ని ప్రారంభించామన్నారు. భవిషత్తులో మరింతగా మంచి సౌకర్యాలతో ఆశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి రోజూ వంద మంది పేదలకు ఆశ్రమంలో అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజయభాస్కర్‌రెడ్డి, గాదే సుబ్రమణ్యం, డీఎస్‌పీ పంతుల శంకర్, బండి మధుసూదన్‌రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, శివారెడ్డి, కల్పన, బంగారుబాబు, రఘురామిరెడ్డి, ఎల్.నాగరాజు నాయుడు, టీటీఎస్.బుజ్జి, సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జాస్మిన్ వృద్ధాశ్రమాన్ని ప్రారంభిస్తున్న టీటీడీ విశ్రాంతి విద్యాశాఖాధికారి నాగరాజు

ప్రచారంలో టీడీపీ బరితెగింపు



కోడ్ ఉల్లంఘించి ఏర్పాటు చేసిన టీడీపీ ఫ్లెక్సీ

శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల కోడ్ నిబంధనలను టీడీపీ నాయకులు ఉల్లంఘిస్తున్నారు. తొట్టంబేడు మండలంలోని జ్ఞానమ్మకండ్రిగ, కొత్తకండ్రిగలో టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి భార్య రిషితారెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఎక్కడైనా ఒకటి అర మరచిపోయి.. ముసుగులు వేయని వైఎస్సార్ సీపీ పోస్టర్లు ఉంటే పచ్చపత్రికల్లో టీడీపీ నాయకులు నానాయాగీ చేస్తున్నారు. ఆ పార్టీ నాయకులు మాత్రం బరితెగించినా పచ్చ పత్రికలకు కనిపించడం లేదు. టీడీపీ ప్రచారం చేసే గ్రామాల్లో 50కి పైగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై ఆర్డీఓ రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ విషయం జిల్లా అధికారుల దృష్టికి వెళ్లి వెంటనే తొలగించకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు.

మోహిత్‌రెడ్డికి తిరుగులేని విజయం

- టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు పోకల అశోక్ కుమార్
- చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని కలిసిన పోకల

తిరుపతి మంగళం: చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తిరుగులేని విజయం సాధిస్తారని మాజీ టీటీడీ పాలకమండలి సభ్యుడు పోకల అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆయన కలిశారు. ఈ సందర్భంగా మోహిత్‌రెడ్డికి ముందస్తు అభినందనలు తెలియజేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో మోహిత్‌రెడ్డి అత్యధిక మెజారిటీ సాధిస్తారని తెలిపారు. 2019 నాటి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి 41,755 మెజారిటీని అధిగమిస్తారని స్పష్టం చేశారు. తండ్రికి తగ్గ తనయుడిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చంద్రగిరి ప్రజలకు సేవ చేస్తారని పేర్కొన్నారు.



మోహిత్‌రెడ్డితో మాట్లాడుతున్న అశోక్‌కుమార్

ఘనంగా పుట్టిన రోజు వేడుకలు



చంద్రగిరి మండలం, బ్రాహ్మణపట్టు ఎంపీటీసీ బీ.యోగానందరెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, యువ నాయకులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, తిరుచానూరు సర్పంచ్ కే.రామచంద్రారెడ్డి, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

- తిరుపతి రూరల్

ఎస్వీజీపీలో పూర్వ విద్యార్థుల సమావేశం

ఎస్వీజీపీలో పూర్వ విద్యార్థుల సమావేశం

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల అలూమ్ని సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వై.ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమావేశానికి 400 మందికి పైగా విద్యార్థులు హాజరు కావడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఎస్వీజీపీలో చదువుకున్న వీరంతా ప్రస్తుతం ఎంతో ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. టీసీఎస్ తదితర మల్టీనేషనల్ సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో, ఐఆర్‌టీఎస్ తదితర సివిల్ సర్వీసెస్‌లో ఉన్నత ఉద్యోగాలలో ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఎస్వీజీపీ పూర్వ విద్యార్థుల అలూమ్ని సంఘం కళాశాలకు ఎన్నో సహాయ సహకారాలు అందించిందని తెలిపారు. ఈ సేవలను విస్తృతం చేయడానికి అలూమ్ని సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపారు. రిజిస్టర్డ్ సంఘంగా కళాశాల అభివృద్ధికి విశేష సహాయాలను పూర్వ విద్యార్థులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఐఆర్‌టీఎస్ అధికారి, హైదరాబాద్ రైల్వే డివిజన్ సీనియర్ కమర్షియల్ మేనేజర్ వై.బాలాజీ కిరణ్, రిటైర్డ్ ప్రిన్సిపాళ్లు వి.శివరామన్, వి.ప్రభాకరన్, కెమికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఆర్‌వీ రమణకుమార్, జనరల్ సెక్షన్ విభాగాధిపతి ఎస్వీ గౌరీశంకర్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతున్న ఐఆర్‌టీఎస్ అధికారి బాలాజీకిరణ్

మహాకుంభాభిషేకం ప్రారంభం



వరదయ్యపాళెం: మండలంలోని సీఎల్ఎన్ పల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం మహాకుంభాభిషేక ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పుణ్యాహవచనం, ఆలయ శుద్ధి, సుదర్శన హోమం, పూర్ణాహుతి, యాగశాల ప్రవేశం, వాస్తు హోమం, అంకురార్పణ, కలశ స్థాపన నిర్వహించారు. సాయంత్రం గ్రామోత్సవం నేత్రపర్వంగా జరిగింది.

ఓటు..భవిష్యత్తును మార్చే ఆయుధం

రాజకీయ వ్యవస్థలో సంస్కరణలు యువ ఓటర్లతోనే సాధ్యం. ఓటు భవిష్యత్తును మార్చే ఆయుధం. ఓటుతోనే మంచినేతను ఎంచుకునే చాన్స్ లభిస్తుంది. గంట సమయం ఓటుకు కేటాయిస్తే ఐదేళ్ల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేసే ప్రభుత్వం వస్తుంది. మన భవిష్యత్‌ను మనమే రాసుకునే అవకాశం ఓటు ద్వారా వస్తుందని పలువురు విద్యార్థులు అంటున్నారు. - తిరుపతి అర్బన్



అభివృద్ధికి పాటుపడేవారికే..



రాష్ట్ర అభివృద్ధికి మంచివారిని ఎంచుకోవాలంటే ఓటే ఆయుధం. సంక్షేమ ఫలాల లబ్ధికి అర్హతే ప్రామాణికంగా చూడాలి. అటువంటి పార్టీకే ఓటు వేస్తాం. మంచి వారికి ఓటు వేయకుంటే ఐదేళ్లు ఇబ్బందులు పడాలి. యువత ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలి.ఓటును వినియోగించుకోవడం తోపాటు పదిమందికి ఓటు విలువను తెలియజేస్తాం.

-ఎన్. యమున,డిగ్రీ విద్యార్థిని, తిరుపతి

అందరికీ అండగా నిలవాలి



ఒక కులానికి కొమ్ముకాసే పార్టీకి కాకుండా.. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే పార్టీకే ఓటు వేస్తాం. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని విద్యకు పెద్దపీట వేసే ప్రభుత్వానికే మద్దతు పలకాలి. దేశ భవిష్యత్తు అయిన యువతకు అన్ని విధాలా అవకాశం ఇస్తూ అన్ని రంగాల్లో ప్రోత్సహించే పార్టీని ఎన్నుకునేందుకు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి.

-మనోహర్‌రెడ్డి,చంద్రగిరి, డిగ్రీ విద్యార్థి

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి



మల్లంగుంట వినాయకనగర్‌లో స్థానికులకు అవగాహన కల్పిస్తున్న తిరుపతి రూరల్ సీఐ తమీమ్ అహ్మద్

తిరుపతి రూరల్: రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును ప్రతి ఓటరు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తిరుపతి రూరల్ సీఐ తమీమ్ అహ్మద్ పిలుపునిచ్చారు. తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట, చిగురువాడ, సీమల్లవరం, పేరూరు పంచాయతీల్లో పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఆయన సిబ్బందితో కలిసి సందర్శించారు. పోలింగ్ ప్రాంతాలు, అక్కడ భద్రత పరంగా చేపట్టాల్సిన చర్యలు, సమస్యత్మక కేంద్రాల వద్ద రక్షణ చర్యలను పరిశీలించారు. అనంతరం ఆయా పంచాయతీల్లో స్థానికులతో ముచ్చటించారు. ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఘర్షణలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎన్నికల ఘర్షణలు, అల్లర్లు జరిగితే చట్ట ప్రకారం తీసుకునే చర్యలు, దాని వల్ల భవిష్యత్తులో జరిగే నష్టాలను వివరించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటింగ్ చేసుకోవాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాల్లో గతంలో అల్లర్లకు పాల్పడిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ నాగేంద్రబాబు, సిబ్బంది, విలేజ్ ఉమెన్ పోలీసులు పాల్గొన్నారు.

బెడిసి కొడుతున్న బొజ్జల జిమ్మిక్కులు

శ్రీకాళహస్తి: టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి చేస్తున్న ఎన్నికల జిమ్మిక్కులు బెడిసి కొడుతుండడంతో ఆపార్టీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నారు. ఎన్నికల ఐదు నెలల ముందు వచ్చి శ్రీకాళహస్తికి వచ్చి ఏదో జరిగిపోతోందటూ వైఎస్సార్ సీపీ నుంచి టీడీపీలోకి పెద్దసంఖ్యలో వచ్చేస్తున్నారంటూ సోషల్ మీడియా, పచ్చ మీడియాలో డబ్బా కొట్టుకునేందుకు కనబడిన వారికి కండువా కప్పి తమ పా ర్టీలో చేరారని ఢంకా బజాయించుకుంటున్నారు. తాయిలాలు, ప్రలోభాలకు గురి చేసి పార్టీలో చేర్చుకునేందుకు అనేక ఎత్తులు వేస్తున్నారు. ఒక సర్పంచ్ కూడా మద్దతు లేని సుధీర్‌రెడ్డి తమ పార్టీ నుంచి వైఎస్సార్ సీపీలోకి వెళ్లిన వారిని తెచ్చుకునేందుకు శాయశక్తుల ప్రయతిస్తున్నాడు. ఇదే సమయంలో టీడీపీలో చేరిన వారు వెంటనే పార్టీకి గుడ్ చెబుతున్నారు. తాజాగా వైఎస్సార్ సీపీ కార్యక్రమాల్లో ఏనాడు పాల్గొనని కార్యకర్త లక్కమనేని మధును టీడీపీలో చేర్చుకునేందుకు నానా హంగామా చేశారు. బీజేపీ, జనసేన వ్యతిరేకతపై వస్తున్న వార్తల దృష్టిని మళ్లించేందుకు ఆదివారం బిరియానీ, రూ.300 పెట్టి జనాలను తోలి నానా హంగామా చేసి ఐదువేల మందికి పైగా పార్టీలో చేరారని పచ్చమీడియా, సోషల్ మీడియాలో ఊదరగొట్టారు. ర్యాలీలో ప్రజలను కిలోమీటరు అని చెప్పి తీసుకువచ్చి వారికి ఐదారు కిలోమీటర్లకు పైగా తిప్పడంతో మహిళలు తిట్టుకుంటూ వెనుదిరిగారు. పార్టీ కార్యాలయంలో టీడీపీలో చేరిన 4గంటలకే వైఎస్సార్ సీపీకి చెందిన తేజా మళ్లీ సాయంత్రం బియ్యపు పవిత్రారెడ్డి సమక్షంలో సొంతగూటికి వచ్చాడు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంలో హైప్ చేసేందుకు డబ్బులతో మభ్య పెట్టి పలువురిని పార్టీలో చేర్చుకుంటున్నారని, ఈ విధానం నచ్చక తాను మళ్లీ వైఎస్సార్ సీపీలో చేరినట్లు తెలిపారు.



సుధీర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరుతున్న తేజ, సాయంత్రం పవిత్రారెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి..

క్లుప్తంగా

మినీ లారీ దగ్ధం



మంటల్లో కాలిపోతున్న కొబ్బరిపీచు లారీ

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు సమీపంలోని ముళ్లపూడి క్రాస్ ధరణి లేఅవుట్ సమీపంలో ఆదివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. చంద్ర అనే వ్యక్తి ఇక్కడ కొబ్బరి పీచు పరిశ్రమ ఏర్పాటు చేశాడు. అదివారం రాత్రి మినీ లారీలో కొబ్బరి పీచు లోడు చేసుకుని లారీ బయటకు బయల్దేరింది. ఈ సమయంలో విద్యుత్ లైన్‌లు తగిలి అగ్ని ప్రమాదం చోటుకుంది. ఈ ప్రమాదంలో లారీతోపాటు కొబ్బరి పీచు దహనమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

అవార్డు గ్రహీతకు సత్కారం



సుబ్రమణ్యంను సత్కరిస్తున్న కళాకారుల సంఘం నేతలు

తిరుపతి కల్చరల్: సంగీత నాటక అకాడమీ అవార్డు అందుకున్న డోలు వాయిద్య కళాకారుడుగా సుబ్రమణ్యంను వాయిద్య కళాకారుల సంక్షేమ సంఘం ఘనంగా సత్కరించి అభినందించింది. ఆదివారం యూత్ హాస్టల్లో ఏర్పాటు సభలో ఆయనను శాలువ, జ్ఞాపిక, గజమాలతో ఘనంగా సత్కరించారు. సంఘం అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ సుబ్రమణ్యం 40 ఏళ్లగా అనేక కచేరీ ద్వారా అందించిన సేవలను కొనియాడారు. సంఘం ప్రతినిధులు వి.సత్యనారాయణ, పల్లి మునిరత్నం, గోవిందశెట్టి, ఎస్.మునిరత్నం, బాలచందర్, ఆర్.కృష్ణారావు, రావిపాటి సత్యనారాయణ, మునస్వామి, ఎన్.కృష్ణమూర్తి, రామచంద్రయ్య, వాయిద్య కళాకారులు పాల్గొన్నారు.

అన్నదానం



తిరుపతి కల్చరల్:డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ భవన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ నేత నల్లాని శ్రీరాములు 49వ జయంతి సందర్భంగా డీఆర్ మహల్ రోడ్డులోని గాంధీపురం వద్ద ఆదివారం అన్నదానం చేశారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు నల్లానిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్‌కే. బాబు, కార్పొరేటర్ కోటూరు ఆంజనేయులు పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ భవన్ స్థాపనకు నల్లాని శ్రీరాములు చేసిన కృషిని కొనియాడారు.

మహాకుంభాభిషేకం ప్రారంభం



స్వామి,అమ్మవార్ల గ్రామోత్సవం

వరదయ్యపాళెం: మండలంలోని సీఎల్ఎన్ పల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మహాకుంభాభిషేక ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పుణ్యాహవచనం, ఆలయ శుద్ధి, సుదర్శన హోమం, పుర్ణాహుతి, యాగశాల ప్రవేశం, వాస్తు హోమం, అంకురార్పణ, కలశ స్థాపన నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం గ్రా మోత్సవం నేత్రపర్వంగా జరిగింది.

శ్రీకృష్ణుడికి పౌర్ణమి హారతులు



గీతా మందిరంలో మహిళల పౌర్ణమి హారతులు

పుత్తూరు: పట్టణంలోని శ్రీకామాక్షీ సమేత శ్రీసదాశివేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని గీతా మందిరంలో వెలసిన శ్రీకృష్ణ పరమాత్మకు శుక్రవారం పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, పట్టు పీతాంబరాలు, విశేష స్వర్ణాభరణాలు, సుగంధ పరిమళభరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సాయంత్రం గీతా పారాయణం, భజనలు నిర్వహించారు. మహిళలు శ్రీకృష్ణ భగవానుడికి పౌర్ణమి హారతులిచ్చారు. అనంతరం ఉత్సవ మూర్తిని ఊయలలో పరుండబెట్టి "జోఅచ్యుతానంద జోజోముకుందా.. లాలి పరమానంద రామ గోవిందా జోజో.." గీతాన్ని ఆలపిస్తూ స్వామిని పవళింపజేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి తిరుగులేని విజయం

- మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు పోకల అశోక్ కుమార్
- చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని కలిసిన పోకల



చెవిరెడ్డి మోహిత్‌రెడ్డితో మాట్లాడుతున్న పోకల అశోక్‌కుమార్

తిరుపతి మంగళం: చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తిరుగులేని విజయం సాధిస్తారని మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు పోకల అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆయన కలిశారు. ఈ సందర్భంగా మోహిత్‌రెడ్డికి ముందస్తు అభినందనలు తెలియజేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో మోహిత్‌రెడ్డి అత్యధిక మెజారిటీ సాధిస్తారని తెలిపారు. 2019 నాటి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి 41,755 మెజారిటీని అధిగమిస్తారని స్పష్టం చేశారు. తండ్రికి తగ్గ తనయుడిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చంద్రగిరి ప్రజలకు సేవ చేస్తారని పేర్కొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





భరతనాట్యం చేస్తున్న కళాకారులు

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన భరతనాట్యం ఆకట్టుకున్నాయి. తిరుపతికి చెందిన పుష్పం డ్యాన్స్ అకాడమీ, నాట్య గురువు పుష్పం ఆధ్వర్యంలో కళాకారులు నిర్వహించిన భరతనాట్యం నృత్యాలు ఆకట్టుకుంది. ఇందులో భాగంగా శ్రీవిజ్ఞానదం, అడికొడడియార్, చంద్రచూడ, రామరామ, అమ్మ పరమేశ్వరి, దేవ దేవం, వచ్చెను అలమేలు, భో శంభో, ఎట్టి ముద్దులదే, గోవిందా గోవిందా వంటి పాటలకు కళాకారులు తన్యయి, కార్తిక, లోకిత, జశ్విత, ధనుష్య, జాహ్నవి, జానవి, భవిష్య, షర్మిల, సహస్ర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.. పాటకు తగ్గ అభినయం, హావభావాలతో కళాకారులు చూడచక్కని నత్యాలను ప్రదర్శించడం ద్వారా ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో వారిని అభినందనలు తెలిపారు. అనంతరం కళాకారులను ఏఓ ఖాదర్‌వల్లీ సత్కరించి, జ్ఞాపకలను అందజేశారు. కార్యక్రమంలో రాధాకృష్ణ, పప్పి, వరప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు సేవ చేయడం గొప్ప వరం



జాస్మిన్ వృద్ధాశ్రమాన్ని ప్రారంభిస్తున్న టీటీడీ విశ్రాంతి విద్యాశాఖాధికారి నాగరాజు

తిరుపతి కల్చరల్: వృద్ధులకు, పేదలకు సేవ చేయడం గొప్ప వరమని టీటీడీ విశ్రాంత విద్యాశాఖాధికారి డాక్టర్ నాగరాజు, కస్తూరిబా గాంధీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీసీ రాయులు తెలిపారు. బైరాగిపట్టిడలో నూతనంగా ఏర్పాటు చేసి జాస్మిన్ వద్ధాశ్రమాన్ని ఆదివారం వీరితోపాటు గోవిందరాజ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డివారి ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఎంతో మంది వృద్ధులు నిరాదరణకు గురవుతున్నారని, అలాంటి వారిని గుర్తించి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆర్.సునీల్‌బాబు, షేక్ షాబుద్దీన్ సేవా దృక్పథంతో వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వృద్ధులకు, పేదలకు నిత్యం అన్నదానం చేయాలని సంకల్పించడం సంతోషకరమని తెలిపారు. నిర్వాహకులు సునీల్ బాబు, షేక్ షాబుద్దీన మాట్లాడుతూ ఎంతో గొప్ప ఆశయంతో వృద్ధాశ్రమాన్ని ప్రారంభించామన్నారు. భవిషత్తులో మరింతగా మంచి సౌకర్యాలతో ఆశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి రోజూ వంద మంది పేదలకు ఆశ్రమంలో అన్నదానం చేయనున్నట్లు తెలిపారు.

28న చందనాలంకరణ

రాపూరు: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో స్వయంభువుగా వెలసిన పెనుశిల లక్ష్మీనరసింహస్వామి మూలమూర్తి 28వ తేదీన చందనాలంకరణలో దర్శనమివ్వనున్నట్లు దేవ స్థానం అధికారులు తెలిపారు. గురువారం స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి కావడంతో ఉదయం 4గంటలకు సుప్రభాతం, 9 గంటలకు శాంతిహోమం, 10గంటలకు కల్యాణం, రాత్రి 7 గంటలకు బంగారు గరుడసేవ నిర్వహించనున్నట్లు తెలిపారు.



ఘనంగా పుట్టిన రోజు వేడుకలు

చంద్రగిరి మండలం, బ్రాహ్మణపట్టు ఎంపీటీసీ బీ.యోగానందరెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, యువ నాయకులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, తిరుచానూరు సర్పంచ్ కే.రామచంద్రారెడ్డి, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. – తిరుపతి రూరల్

ఓటు..భవిష్యత్తును మార్చే ఆయుధం



రాజకీయ వ్యవస్థలో సంస్కరణలు యువ ఓటర్లతోనే సాధ్యం. ఓటు భవిష్యత్తును మార్చే ఆయుధం. ఓటుతోనే మంచినేతను ఎంచుకునే చాన్స్ లభిస్తుంది. మే ఒకటో తేదీన గంట సమయం ఓటుకు కేటాయిస్తే ఐదేళ్లు సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేసే ప్రభుత్వం వస్తుంది. మన భవిష్యత్‌ను మనమే రాసుకునే అవకాశం ఓటు ద్వారా వస్తుందని పలువురు విద్యార్థులు అంటున్నారు. – తిరుపతి అర్బన్

అభివృద్ధికి పాటుపడేవారికే..



రాష్ట్ర అభివృద్ధికి మంచివారిని ఎంచుకోవాలంటే ఓటే ఆయుధం. సంక్షేమ ఫలాల లబ్ధికి అర్హతే ప్రామాణికంగా చూడాలి. అటువంటి పార్టీకే ఓటు వేస్తాం. మంచి వారికి ఓటు వేయకుంటే ఐదేళ్లు ఇబ్బందులు పడాలి. యువత ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలి.ఓటును వినియోగించుకోవడం తోపాటు పదిమందికి ఓటు విలువను తెలియజేస్తాం.

–ఎస్. యమున,డిగ్రీ విద్యార్థిని, తిరుపతి

అందరికీ అండగా నిలవాలి



ఒక కులానికి కొమ్ముకాసే పార్టీకి కాకుండా.. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే పార్టీకే ఓటు వేస్తాం. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని విద్యకు పెద్దపీట వేసే ప్రభుత్వానికే మద్దతు పలకాలి. దేశ భవిష్యత్తు అయిన యువతకు అన్ని విధాలా అవకాశం ఇస్తూ అన్ని రంగాల్లో ప్రోత్సహించే పార్టీని ఎన్నుకునేందుకు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి.

–మనోహర్‌రెడ్డి,చంద్రగిరి, డిగ్రీ విద్యార్థి

దేశం గర్వించేలా తిరుపతి అభివృద్ధి





ఆటోనగర్‌లో ముస్లింల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

- తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి
- భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆత్మీయ సమావేశాల్లో ప్రజల స్పష్టం
- తిరుపతిలో అభినయ్‌కు బ్రహ్మరథం

తిరుపతి మంగళం : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే దేశమే గర్వించేలా అభివృద్ధి చేసి చూపిస్తానని వైఎస్సార్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం తిరుపతి జీవకోన గోవిందనగర్‌లో మహిళలతో, ఆటోనగర్‌లో ముస్లింలతో, అకార్డ్ స్కూల్ ఉపాధ్యాయులతో జరిగిన ఆత్మీయ సమావేశాల్లో అభినయ్‌రెడ్డి పాల్గొన్నారు. తిరుపతిలో అభినయ్‌రెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై నగరంలోని వివిధ కుల సంఘాల నాయకులు, అసోసియేషన్లు, ఐటీ రంగ సంస్థల ఉద్యోగులు, టీటీడీ, ప్రభుత్వ, మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు, కర్షకులతో పాటు మహిళలు సైతం స్వచ్ఛందంగా ఆత్మీయ సమావేశాలను నిర్వహించి తమ అభిమానాన్ని చాటుతూ బ్రహ్మరథం పడుతున్నారు. తిరుపతి అభివృద్ధి నేతగా ఇప్పటికే నగర ప్రజల మనసులో భూమన అభినయ్‌రెడ్డి సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. ఆదివారం జరిగిన ఆయా ఆత్మీయ సమావేశాల్లో మీలాంటి ఆలోచనపరుడు, మేధస్సు కలిగిన వ్యక్తి తమకు నాయకుడిగా, ఎమ్మెల్యేగా ఉంటే తిరుపతి అభివృద్ధితో పాటు తమ బతుకులు ఎంతో బాగుంటాయి అభినయ్ అంటూ స్థానిక ప్రజలు ముక్తకంఠంగా చెప్పారు. తక్కువ సమయంలో తిరుపతిని ఇంతలా అభివృద్ధి చేసిన నాయకుడేలేడన్నారు. గతంలో నాయకులు స్వార్థం, లబ్ధి చూసుకున్నారే తప్ప ప్రజాసంక్షేమం కోసం కానీ, తిరుపతి అభివృద్ధి కోసం కానీ ఆలోచించ లేదని స్పష్టం చేశారు. అతిచిన్న వయసులోనే పెద్ద ఆలోచనలతో ఇప్పుడే తిరుపతిని ఇంతగా అభివృద్ధి చేశావంటే, ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తావన్న నమ్మకం మాకుందని, రానున్న ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించుకోవడానికి తామంతా సిద్ధం అని అన్నారు.

అభివృద్ధి చేసాకే ప్రజల్లోకి..

ఆయా సమావేశాల్లో అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలో పుట్టి పెరిగిన బిడ్డగా నగర వాసులకు మంచి చేయాలన్న ఆలోచన, అభివృద్ధి చేయాలన్న తపనతో రాత్రింబవళ్లు శ్రమించినట్లు తెలిపారు. శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులంతా తిరుపతి వైపు చూసేలా సుందరంగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. తిరుపతిని అనేక విధాలగా అభివృద్ధి చేశాకే ప్రజల్లోకి ధైర్యంగా వచ్చి ఓట్లు అడగగలుగుతున్నానని తెలిపారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, తిరుపతిలో తాను చేసిన అభివృద్ధిని చూసి వైఎస్సార్ సీపీకి ఓట్లు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమా అజయ్‌కుమార్, బోకం అనిల్‌కుమార్, కోటేశ్వరమ్మ, పార్టీ నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం...!

తిరుపతి రూరల్: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం సామాన్యుల పాలిట శాపంగా మారనుందా...! వంగిపోయి ఎప్పుడు పడిపోతుందో అని భయంతో ఆ గ్రామ వాసులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయతీ పరిధిలో తుడా ఆధ్వర్యంలో రాజీవ్‌నగర్ లేఅవుట్ వేశారు. పక్కనే ఉన్న కాలనీకి ఈ లేఅవుట్ నుంచే విద్యుత్ సౌకర్యం కల్పించారు. మల్లంగుంట శ్మశానానికి ఎదురుగా, వేదాంతపురం రాజీవ్‌నగర్ తుడా లేఅవుట్‌లో విద్యుత్ స్తంభం గత పదిరోజులుగా ఒక వైపునకు ఒరిగిపోతోంది. ఇప్పటికే చాలా వరకు వంగిపోయి విద్యుత్ తీగలు సైతం తెగిపోయే స్థితిలో ఉన్నాయి. అవిలాల విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా స్పందించడం లేదని, ఇప్పటికైనా ప్రమాద స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభానికి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



వేదాంతపురం రాజీవ్‌నగర్ తుడా లేఅవుట్‌లో ప్రమాదకర స్థితిలో విద్యుత్ స్తంభం

క్షయవ్యాధి నిర్మూలనే ధ్యేయం



చంద్రగిరి: వెంకటంపేటలో అవగాహన కల్పిస్తున్న ఎంఆర్‌హెచ్‌ఆర్‌యూ శాస్త్రవేత్తలు, సిబ్బంది

చంద్రగిరి: క్షయవ్యాధి ప్రాణాంతకమైన వ్యాధి అయినా వాటిని నివారించవచ్చని, క్షయవ్యాధి పట్ల అప్రమత్తంగా మెలగాల్సిన అవసరం ఉందని మోడల్ రూరల్ హెల్త్ రీసెర్చ్ యూనిట్ (ఎంఆర్‌హెచ్‌ఆర్‌యూ) శాస్త్రవేత్తలు తెలిపారు. జాతీయ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ఆదివారం చంద్రగిరి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో కరపత్రాలను పంపిణీ చేస్తూ క్షయపై ప్రజలకు అవగాహన కల్పించారు. క్షయ వ్యాధి వ్యాప్తి, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మండల పరిధిలోని రాయలపురం పంచాయతీ వెంకటంపేటలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ క్షయవ్యాధి పట్ల అప్రమత్తంగా వ్యవహరించి వాటిని అరికట్టవచ్చన్నారు. క్షయ వ్యాధి గ్రహస్తులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటోందని, రోగులు సరైన సమయానికి చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధిని పూర్తిగా అరికట్టవచ్చని తెలిపారు. వైద్యులు చెప్పిన విధంగా మందులు వాడకపోతే క్షయవ్యాధి మరింత తీవ్రతరమయ్యే ప్రమాదం ఉందన్నారు. 2025 నాటికి క్షయవ్యాధిని నిర్మూలించాలనేది ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ వెన్నెల సాహితి, యువీ ప్రసాద్, శశికళ, మెడికల్ అధికారి డాక్టర్ సౌమ్యప్రియ, తాతాబాయి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పాకాలలో..

పాకాల: క్షయ వ్యాధి నివారణకు ప్రజలు తగిన చర్యలు తీసుకోవాలని గాదంకి పంచాయతీ సీహెచ్ఓ సుధ సూచించారు. ఆదివారం క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు వారాల కన్నా ఎక్కువగా దగ్గు ఉంటే గళ్ల పరీక్ష చేయించుకోవాలని, ఈ పరీక్షను స్థానిక పీహెచ్‌సీలో ఉచితంగా చేస్తారన్నారు. టీబీ ఉన్నవారు 6 నెలల పాటు డాక్టర్ల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా గిరిప్రదక్షిణ వేడుకలు

పెనుమూరు(కార్వేటినగరం) : ఫాల్గుణ పౌర్ణమిని పురస్కరించుకుని ముందు రోజు ఆదివారం పులిగుంటేశ్వరస్వామి గిరిప్రదక్షిణ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చనలు, అభిషేకాలు చేపట్టారు. అనంతరం స్వామివారిని పట్టు వస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సాయంత్రం స్వామివారిని ప్రత్యేక వాహనంపై ప్రతిష్ఠించి అశేష జనవాహిన మధ్య స్వామివారిని పులిగుంటేశ్వస్వామి ఆలయం వద్ద నుంచి గుంటిపల్లి, కనికాపురం, కొత్తరోడ్డు, ఠాణావేణు గోపాలపురం, దొడ్లడెయిరీ, సీఎస్ అగ్రహారం మీదుగా మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, కోలాటాలు, చెక్క భజనల నడుమ గిరిప్రదక్షిణ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారికి కర్పూరహారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. గిరి ప్రదక్షిణ అనంతరం ఆలయానికి చేరుకున్న స్వామివారిని అర్చకులు వేద మంత్రాల నడుమ ఏకాంత సేవ నిర్వహించి పవళింపజేశారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి



మల్లంగుంట వినాయకనగర్‌లో స్థానికులకు అవగాహన కల్పిస్తున్న తిరుపతి రూరల్ సీఐ తమీమ్ అహ్మద్

తిరుపతి రూరల్: రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును ప్రతి ఓటరు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తిరుపతి రూరల్ సీఐ తమీమ్ అహ్మద్ పిలుపునిచ్చారు. తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట, చిగురువాడ, సీమల్లవరం, పేరూరు పంచాయతీల్లో పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఆయన సిబ్బందితో కలిసి సందర్శించారు. పోలింగ్ ప్రాంతాలు, అక్కడ భద్రత పరంగా చేపట్టాల్సిన చర్యలు, సమస్యాత్మక కేంద్రాల వద్ద రక్షణ చర్యలను పరిశీలించారు. అనంతరం ఆయా పంచాయతీల్లో స్థానికులతో ముచ్చటించారు. ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఘర్షణలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎన్నికల ఘర్షణలు, అల్లర్లు జరిగితే చట్ట ప్రకారం తీసుకునే చర్యలు, దాని వల్ల భవిష్యత్తులో జరిగే నష్టాలను వివరించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటింగ్ చేసుకోవాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాల్లో గతంలో అల్లర్లకు పాల్పడిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ నాగేంద్రబాబు, సిబ్బంది, విలేజ్ ఉమెన్ పోలీసులు పాల్గొన్నారు.

ఎస్వీజీపీలో పూర్వ విద్యార్థుల సమావేశం

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల అలూమ్ని సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వై.ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమావేశానికి 400 మందికి పైగా విద్యార్థులు హాజరు కావడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఎస్వీజీపీలో చదువుకున్న వీరంతా ప్రస్తుతం ఎంతో ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. టీసీఎస్ తదితర మల్టీనేషనల్ సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో, ఐఆర్‌టీఎస్ తదితర సివిల్ సర్వీసెస్‌లో ఉన్నత ఉద్యోగాలలో ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఎస్వీజీపీ పూర్వ విద్యార్థుల అలూమ్ని సంఘం కళాశాలకు ఎన్నో సహాయ సహకారాలు అందించిందని తెలిపారు. ఈ సేవలను విస్తృతం చేయడానికి అలూమ్ని సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయనున్నట్టు తెలిపారు. రిజిస్టర్డ్ సంఘంగా కళాశాల అభివృద్ధికి విశేష సహాయాలను పూర్వ విద్యార్థులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఐఆర్‌టీఎస్ అధికారి, హైదరాబాద్ రైల్వే డివిజన్ సీనియర్ కమర్షియల్ మేనేజర్ వై.బాలాజీ కిరణ్, రిటైర్డ్ ప్రిన్సిపాళ్లు వి.శివరామన్, వి.ప్రభాకరన్, కెమికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఆర్‌వీ రమణకుమార్, జనరల్ సెక్షన్ విభాగాధిపతి ఎస్వీ గౌరీశంకర్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.